ఎకో టూరిజం హబ్‌గా వరంగల్

వరంగల్ ఎంపీ కడియం కావ్య

సమావేశంలో మాట్లాడుతున్న ఎంపీ కడియం కావ్య

మడికొండ, జూలై 13 : వరంగల్ నగరాన్ని ఎకో టూరిజం హబ్‌గా తీర్చిదిద్దుతానని ఎంపీ కడియం కావ్య అన్నారు. అలాగే కాజీపేట జంక్షన్‌కు డివిజన్ హోదాతో పాటు కోచ్ ఫ్యాక్టరీ ఏర్పాటుకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. మడికొండలోని సత్యసాయి కన్వెన్షన్‌లో వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు ఆధ్వర్యంలో శనివారం ఎంపీ కడియం కావ్య పరిచయం, ఆత్మీయ సన్మాన కార్యక్రమం నిర్వహించారు. ఆయిల్ సీడ్ కార్పొరేషన్ చైర్మన్ జంగా రాఘవరెడ్డి, కుడా చైర్మన్ ఇనుగాల వెంకట్రాంరెడ్డి, హజ్ చైర్మన్ ఖుస్రు పాషా, మాజీ ఎంపీ పసునూరి దయాకర్, వరంగల్ డీసీసీ అధ్యక్షురాలు ఎర్రబెల్లి స్వర్ణ తదితరులు ఎంపీని సత్కరించారు. వర్ధన్నపేట నియోజకవర్గంలో విచ్చలవిడిగా భూ కబ్జాలు చేసినందుకే అరూరి రమేశ్ అసెంబ్లీ, లోక్‌సభ ఎన్నికల్లో ఓటమి పాలైనట్లు చెప్పారు. వరంగల్, హనుమకొండ జిల్లాల కిసాన్ సెల్ అధ్యక్షులు పింగిలి వెంకట్రాంనర్సయ్య, బొంపల్లి దేవేందర్‌రావు, సీనియర్ నాయకులు నమిండ్ల శ్రీను, నిమ్మాని శేఖర్‌రావు, జిల్లా ఉపాధ్యక్షుడు పిన్నింటి అనిల్‌రావు పాల్గొన్నారు.

16చింతలతండాలో పోలీస్ పికెటింగ్

ప్రేమోన్మాదికి ఎవరైనా సహకరించారా అనే కోణంలో దర్యాప్తు

పోలీసులతో మాట్లాడుతున్న గ్రామస్తులు

చెన్నారావుపేట, జూలై 13: మండలంలోని 16 చింతలతండాలో మూడు రోజులుగా పోలీస్ పికెటింగ్ కొనసాగుతున్నది. వరంగల్ సీపీతోపాటు ఈస్ట్‌జోన్ డీసీపీ రవీందర్ ఆదేశాల మేరకు ఎస్సై అరుణ్‌కుమార్ ఆధ్వర్యంలో గ్రామం శివారులో పోలీసులు బారికేడ్లు ఏర్పాటు చేసి గ్రామంలోకి వచ్చిపోయే వారిని క్షుణ్ణంగా పరిశీలిస్తున్నారు. అవాంఛనీయ ఘటనలు జరుగకుండా కట్టుదిట్టమైన చర్యలు చేపట్టారు. నిందితుడు దంపతులను హత్య చేసిన రోజు వాడిన ద్విచక్ర వాహనాన్ని స్వాధీనం చేసుకొని స్టేషన్‌కు తరలించారు. కాగా, హత్య చేయడానికి ముందు నిందితుడు ఎవరెవరితో మాట్లాడాడు.. ఎవరిని కలిశాడు.. 16చింతల తండాలో నిందితుడికి ఎవరైనా సహకరించారా అనే కోణంలో పోలీసులు దర్యాప్తు చేస్తున్నట్లు సమాచారం. ఫాస్ట్రాక్ కోర్టు ద్వారా త్వరగా కేసును పరిష్కరించి నిందితుడిని కఠినంగా శిక్షించి, ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా పోలీసులు కఠిన చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు కోరుతున్నారు.

పద్మశాలీ జర్నలిస్టులు ఐక్యంగా ముందుకెళ్లాలి

వరంగల్ జిల్లా పరిషత్ మాజీ చైర్మన్ సాంబారి సమ్మారావు

న్యూశాయంపేట, జూలై 13 : గ్రేటర్ వరంగల్ పరిధిలోని పద్మశాలీ వర్కింగ్ జర్నలిస్టులు పరపతి సహకార సంఘంగా ఏర్పడటం అభినందనీయమని, ఇలాగే ఐకమత్యం ప్రదర్శిస్తూ ముందుకెళ్లాలని వరంగల్ జిల్లా పరిషత్ మాజీ చైర్మన్ సాంబారి సమ్మారావు అన్నారు. పద్మశాలీ వర్కింగ్ జర్నలిస్టుల సహకార పరపతి సంఘ వార్షిక సమావేశం హనుమకొండ హంటర్ రోడ్డులోని ది వీవర్స్ వెల్ఫేర్ ట్రస్ట్ బోర్డు భవన్‌లో శనివారం జరిగింది. గ్రేటర్ వరంగల్ ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు, పరపతి సంఘం అధ్యక్షుడు వేముల నాగరాజు, సంఘం కోశాధికారి వేముల సదానందం, పద్మశాలీ వైద్యుల సంఘం వరంగల్ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు మహేశ్వర్, కూరపాటి రమేశ్, అమృత హాస్పిటల్ చైర్మన్, ఏకశిల హాస్పిటల్ ఎండీ డాక్టర్ గుండేటి నరేందర్, సీనియర్ జర్నలిస్టులు, పద్మశాలీ ఉద్యోగుల సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు వడ్నాల నరేందర్, పోపా వరంగల్ జిల్లా పూర్వ అధ్యక్షుడు, విశ్రాంతి ప్రొఫెసర్ గడ్డం భాస్కర్, పరపతి సంఘ సభ్యుడు గడ్డం కేశవమూర్తి పాల్గొన్నారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్
NAMASTHE TELANGANA CLASSIFIEDS

RENT/ LEASE
★కమర్షియల్ బిల్డింగ్ Rent/ Lease కు ఇవ్వబడును. హనుమకొండలోని అలంకార్ జంక్షన్ శరత్ హాస్పిటల్ లేన్‌లో HP Gas ప్రక్కన G+4, Each Flore 1550 Sq.Ft with కమర్షియల్ లిఫ్ట్. సంప్ర: 9440505062.
NTW-318972

సెప్టిక్ ట్యాంక్ క్లీనర్
SepTeK
★ సెప్టిక్ ట్యాంక్ క్లీనర్ నూతన సాంకేతిక పరిజ్ఞానంతో గల్ఫర్ మిషన్ ద్వారా సెప్టిక్ ట్యాంక్ క్లీన్ చేయబడును. డి.ఎస్. రావు. Cont: 9849145043.
NTW-318953

PLOT FOR SALE
★ వరంగల్ హైవేలోని ఆలేరు-కొలనుపాకలో ఓపెన్ ప్లాట్లు మరియు ఫార్మ్‌ల్యాండ్ ప్లాట్లు అమ్మబడును. సాగర్ హైవేలో ఇండస్ట్రియల్ ఏరియాగా అభివృద్ధి చెందుతున్న యాచారంనందు ఓపెన్ ప్లాట్లు కలవు. స్పాట్ రిజిస్ట్రేషన్ & క్లియర్ టైటిల్. Ph: 7989747927.
NT-325882

HEALTH CARE
★ఆత్మీయ రిహాబ్ సెంటర్ యందు వృద్ధులకు మరియు పక్షవాతం, సర్జరీ తరువాత రికవరీ కోసం, క్యాన్సర్ పేషెంట్స్ కొరకు అవసరమగు 24 గం||ల సేవలు అందించబడును. సంప్ర: 6281476205, 9440325526
KMM-00

TOURS & TRAVELS
★ మహాదేవ టూర్స్: 6th నవంబర్-కార్తీక మాసంలో కాశీ+12 క్షేత్రాలు. Ac Bus 20 స్లీపర్+20 సిట్టింగ్ 15 రోజులు. చార్ధాం 20th, సెప్టెంబర్ 3rd Ac. సంప్రదించండి: 9676637578.
NT-339536

★YTDA Final Approved 92 Acres Mega Venture @ Bhuvanagiri Town Open Plots for Sale. Opp: Viver Hotel & Collectorate Building 100, 60, 40, 30 All CC Roads & Beautiful Parks, Avenue Plantation, Bank Loans AVL. 9949997199 / 9440415567 / 9866863131.
NT-327684

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

అతి తక్కువ ఖర్చు అత్యధిక ప్రచారం

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్
4 లైన్ల బ్లాక్ అండ్ వైట్ ప్రకటన కేవలం 200/- మాత్రమే
4 లైన్ల బ్లాక్ అండ్ వైట్ 4 ప్రకటనలకు కేవలం 600/- మాత్రమే
ప్రతి అదనపు లైన్‌కు 50/- మాత్రమే
ప్రకటనల విభాగం: 9182777552
HANAMKONDA 9182777563 9182777618
WARANAGAL 9182777556
JAYASHANKAR BHUPALPALLY - 9182777559
MULUGU - 9182777135
MAHABUBABAD - 9182777557
JANGAON - 9182777565

ప్రభుత్వ దవాఖానల్లో మెరుగైన వైద్యం అందించాలి

- సిబ్బంది సమయపాలన పాటించాలి
- ఎమ్మెల్యే పాడి కౌశిక్‌రెడ్డి

వైద్య సిబ్బందితో మాట్లాడుతున్న ఎమ్మెల్యే పాడి కౌశిక్‌రెడ్డి , వైద్య సదుపాయాలపై రోగులను అడిగి తెలుసుకుంటున్న ఎమ్మెల్యే

కమలాపూర్, జూలై 13 : ప్రభుత్వ దవాఖానల్లో రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించాలని హుజూరాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్‌రెడ్డి వైద్య సిబ్బందిని ఆదేశించారు. శనివారం కమలాపూర్ కమ్యూనిటీ హెల్త్ సెంటర్(సీహెచ్‌సీ)లో వైద్య సిబ్బందితో సమావేశం నిర్వహించారు. రాష్ట్రంలోని నిరుపేదలకు మెరుగైన వైద్యం అందించాలనే ఉద్దేశంతో తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రభుత్వాస్పత్రుల్లో మెరుగైన వసతులు కల్పించారన్నారు. గత ప్రభుత్వ హయాంలో గవర్నమెంట్ హాస్పిటళ్లలో డెలివరీ అయితే మగబిడ్డకు రూ.12వేలు, ఆడబిడ్డ పుడితే రూ.13వేలతో పాటు కేసీఆర్ కిట్ అందజేశారని గుర్తుచేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చినప్పటి నుంచి కేసీఆర్ కిట్ ఇవ్వడం లేదన్నారు. ప్రభుత్వాస్పత్రికి వచ్చే నిరుపేదలకు నాణ్యమైన వైద్యం అందించి దవాఖానలపై నమ్మకం కలిగేలా చూడాలన్నారు. ప్రతి నెలా డెలివరీల సంఖ్య 15 నుంచి 20కి పెంచేలా కృషి చేయాలని వైద్య సిబ్బందిని ఆదేశించారు. డాక్టర్లు, సిబ్బంది సమయపాలన పాటించాలన్నారు. ప్రతి నెలా దవాఖానను తనిఖీ చేస్తానని, సమయపాలన పాటించని సిబ్బందిపై చర్యలు తప్పవని హెచ్చరించారు. రాజకీయాలకు అతీతంగా నిరుపేదలకు మెరుగైన వైద్యం అందించే విషయంలో రాజీపడేది లేదన్నారు.

అనంతరం హాస్పిటల్లో చికిత్స పొందుతున్న రోగులను అక్కడ అందుతున్న వైద్య సేవలపై అడిగి తెలుసుకున్నారు. ఏమైనా సమస్యలు ఉంటే వైద్య సిబ్బంది తన దృష్టికి తీసుకురావాలని సూచించారు. కార్యక్రమంలో దవాఖాన సూపరింటెండెంట్ డాక్టర్ నరేశ్, డాక్టర్ నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

'ఉగ్ర' క్రమంలో భద్రకాళి

వరంగల్, జూలై 13 : భద్రకాళీ శాకంబరీ నవరాత్రోత్సవాల్లో భాగంగా ఎనిమిదో రోజు కాళీ క్రమాన్ని అనుసరించి అమ్మవారిని ఉగ్ర క్రమంలో అలంకరించారు. శనివారం ఉదయం నిత్యాహ్నికం పూర్తి చేసిన తర్వాత భద్రకాళీ అమ్మవారిని ఉగ్ర క్రమంలో, సాయంత్రం శివదూతి క్రమంలో అలంకరించగా, పెద్ద ఎత్తున భక్తులు దర్శించుకున్నారు.

ఉగ్ర మాతగా భద్రకాళీ అమ్మవారు

సిద్ధేశ్వరాలయంలో..

హనుమకొండ : హనుమకొండ పద్మాక్షి కాలనీలోని సిద్ధేశ్వరాలయంలో శాకంబరీ ఉత్సవాలు ఘనంగా జరుగుతున్నాయి. మహాలక్ష్మి అమ్మవారిని కూరగాయలతో అలంకరించినట్లు అర్చకులు రవికుమార్, సురేశ్‌కుమార్ తెలిపారు.

కూరగాయలతో మహాలక్ష్మి అమ్మవారు

రేపటి గ్రీవెన్స్ రద్దు

హనుమకొండ, జూలై 13 : హనుమకొండ కలెక్టరేట్‌లో ఈ నెల 15 న నిర్వహించనున్న గ్రీవెన్స్‌ను రద్దు చేస్తున్నట్లు కలెక్టర్ ప్రావీణ్య తెలిపారు. కలెక్టరేట్‌లో సోమవారం రైతు భరోసా కార్యక్రమం ఉన్నందున గ్రీవెన్స్ రద్దు చేస్తున్నామని, 22న గ్రీవెన్స్ కొనసాగుతుందని తెలిపారు.

ముదిరాజ్‌లను బీసీ-ఏలో చేర్చాలి

ముదిరాజ్ మహాసభ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అశోక్

పోస్టర్లను ఆవిష్కరిస్తున్న ముదిరాజ్‌లు

హనుమకొండ చౌరస్తా, జూలై 13 : ముదిరాజ్‌ల అభివృద్ధికి ప్రభుత్వం కృషి చేయాలని, వీరిని బీసీ-ఏలో చేర్చాలని ముదిరాజ్ మహాసభ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పల్లెబోయిన అశోక్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. హనుమకొండ మచిలీబజార్ తెలంగాణ ముదిరాజ్ మహాసభ కమ్యూనిటీ హాల్‌లో ముదిరాజ్ మహాసభ ప్రధాన కార్యదర్శి పులి రజినీకాంత్ ఆధ్వర్యంలో పోస్టర్లను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. తెలంగాణలో అత్యంత ప్రాచీన, అధిక జనాభా గల కులమైన ముదిరాజ్/తెనుగోళ్లు/ముత్తరాసి వాళ్లు సమాజంలో అన్ని రంగాల్లో వెనుకబడి ఉన్నామని, ముదిరాజుల అభివృద్ధి కోసం కో ఆపరేటివ్ సొసైటీ ఏర్పాటుతోపాటు ప్రతి సంవత్సరానికి రూ.వెయ్యి కోట్ల నిధులు కేటాయించాలని డిమాండ్ చేశారు. మత్స్యశాఖలోని సొసైటీలకు ఎన్నికలు జరపాలని, మత్స్యకారులకు ఆసరా పింఛన్ ఇవ్వాలని, ప్రత్యేక గురుకుల పాఠశాలలు ఏర్పాటు చేయాలని, ఉచిత చేప పిల్లల పంపిణీ పథకాన్ని కొనసాగించాలన్నారు. ముదిరాజులకు మంత్రి వర్గంలో స్థానం కల్పించాలని, నామినేటెడ్ పదవులు ఇవ్వాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో చొప్పరి సోమయ్య, ఎన్‌ఆర్‌ఐ రాజ్‌కుమార్, పిట్టల సత్యనారాయణ, రవికుమార్, మహేందర్, బయ్య శోభన్, పులి మ ధు, కుమారస్వామి, సారంగపాణి, సాంబమూర్తి, విక్రమ్, బుచ్చిరాజు, సదానందం, హరికృష్ణ, ప్రకాశ్, సమ్మయ్య, సాంబయ్య, వెంకటస్వామి, రవీందర్, మహేశ్, శ్రీకాంత్ పాల్గొన్నారు.

పర్యావరణ పరిరక్షణకు కృషి చేయాలి

సమావేశమైన వరంగల్ పర్యావరణ పరిరక్షణ ఐక్య వేదిక

హనుమకొండ, జూలై 13 : పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరూ పాటుపడాలని విరమణ జిల్లా అటవీ శాఖాధికారి పురుషోత్తం అన్నారు. శనివారం కలెక్టరేట్ ఆవరణలోని టీజీవో ఆఫీస్‌లో వరంగల్ పర్యావరణ పరిరక్షణ ఐక్య వేదిక విస్తృత స్థాయి సమావేశం ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. సింగిల్ యూజ్ ప్లాస్టిక్ సంచుల నివారణ, మూడు సంవత్సరాలకు ఒకసారి సెప్టిక్ ట్యాంకుల క్లీనింగ్, ఇంకుడు గుంతలు ప్రతి ఇంట్లో ఉండేలా చూడడం, తడిచెత్త ఎరువుగా, పొడి చెత్త మున్సిపాలిటీకి ఇవ్వడంపై అవగాహన కల్పించడం, శబ్ద కాలుష్య నియంత్రణ, మట్టి వినాయకులను వాడడం, వనమహోత్సవంలో భాగంగా చెట్లు నాటడం వంటి అనేక సామాజిక సేవా కార్యక్రమాలు చేస్తూ పర్యావరణాన్ని రక్షించాలని కోరారు.

అనంతరం కేయూసీ పాలక మండలి సభ్యులుగా ఎన్నికైన సంస్థ ప్రతినిధులు పుల్లూరి సుధాకర్, అనితారెడ్డిని ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి శ్రవణ్ కుమార్, కోశాధికారి సుధాకర స్వామి, టీచర్ శ్రీనివాస్, జాయింట్ సెక్రటరీ మండల పరశురాములు, ఉపాధ్యక్షుడు రవిబాబు, వివిధ స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు రాజ్‌కుమార్, దామోదర్, శ్రీనివాస్, నరేష్, నాగేశ్వరరావు, దేవాచారి, సిరాజుద్దీన్, ప్రొఫెసర్లు పద్మ, కవిత, కేశవరావు, రామారావు, ఉమామహేశ్వర రావు, రాజగోవిందు, ఉప్పలయ్య, బిల్ల మహేందర్, వెంకటస్వామి పాల్గొన్నారు.

కేయూలో పీజీ సైన్స్ తరగతుల ప్రారంభోత్సవం

హనుమకొండ చౌరస్తా, జూలై 13 : కాకతీయ యూనివర్సిటీ దూరవిద్యా కేంద్రంలో పీజీ సైన్స్ కోర్సుల మొదటి సెమిస్టర్ తరగతులు శనివారం ప్రారంభించారు. జంతుశాస్త్ర విభాగ సెమినార్ హాల్‌లో జరిగిన ప్రారంభోత్సవానికి ముఖ్యఅతిథిగా వచ్చిన కేయూ రిజిస్ట్రార్ ప్రొఫెసర్ పెరటి మల్లారెడ్డి మాట్లాడుతూ.. కేయూలో ఈ సంవత్సరం దూరవిద్యా కేంద్రం పీజీ కోర్సుల్లో విద్యార్థుల అడ్మిషన్ల సంఖ్య చాలా పెరిగిందని, జువాలజీ, బాటనీ, కెమిస్ట్రీ, ఫిజిక్స్, గణిత శాస్త్రం లాంటి పీజీ కోర్సులకు త్వరలో కోర్సు మెటీరియల్ అందిస్తామన్నారు. దూరవిద్యా కేంద్ర సంచాలకుడు ప్రొఫెసర్ రామచంద్రం మాట్లాడుతూ.. థియరీ తరగతులకు విద్యార్థులు షెడ్యూల్ ప్రకారం హాజరుకావాలని, ఆ తర్వాత ప్రాక్టికల్స్ నిర్వహిస్తామన్నారు. యూజీసీ సూచనల మేరకు మొదటిసారి కేయూలో సెమిస్టర్ విధానం ప్రవేశపెట్టామన్నారు. దూరవిద్య కేంద్రం సైన్స్ కోర్సుల సహ సంచాలకుడు వెంకటగోపీనాథ్, సైన్స్ విభాగాల విభాగాధిపతులు భారవీశర్మ, మంజుల, ఇస్తారి, లలితకుమారి, ముస్తఫా, జ్యోతి, హన్మంతు పాల్గొన్నారు.

సీఎం రేవంత్‌రెడ్డిని కలిసిన డాక్టర్ రామకృష్ణ

సీఎంకు పుష్పగుచ్ఛం అందజేస్తున్న పెరుమాండ్ల రామకృష్ణ

హనుమకొండ చౌరస్తా, జూలై 13 : కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు, వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డితో కలిసి జిల్లా ఎస్సీ డిపార్ట్‌మెంట్ చైర్మన్ డాక్టర్ పెరుమాండ్ల రామకృష్ణ సీఎం ఎనుముల రేవంత్‌రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిశారు. రేవంత్‌రెడ్డి టీపీసీసీ అధ్యక్షుడిగా బాధ్యతలు స్వీకరించిన నాటి నుంచి వారి సూచన మేరకు నాయిని రాజేందర్‌రెడ్డి నేతృత్వంలో అనేక కార్యక్రమంలో పాల్గొన్నట్లు రామకృష్ణ తెలిపారు. వరంగల్ అభివృద్ధికి సీఎం కృషి చేస్తానని చెప్పడం సంతోషంగా ఉందని, నిత్యం ప్రజల్లో ఉంటూ పేద ప్రజల సంక్షేమం, పార్టీ కోసం అహర్నిశలు పని చేస్తానన్నారు.

మహాధర్నాను జయప్రదం చేయాలి

మాట్లాడుతున్న కర్రె భిక్షపతి

మడికొండ, జూలై 13 : పేదలకు ఇళ్ల స్థలాలు, పక్కా ఇళ్ల నిర్మాణం కోసం కలెక్టరేట్ ఎదుట జూలై 26న చేపట్టనున్న మహాధర్నాను జయప్రదం చేయాలని సీపీఐ జిల్లా కార్యదర్శి కర్రె భిక్షపతి పిలుపునిచ్చారు. గ్రేటర్ 46వ డివిజన్ రాంపూర్‌లో శనివారం సీపీఐ కౌన్సిల్ సమావేశం జరిగింది. మాలోత్ శంకర్ నాయక్ అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. జిల్లాలో రెండు సంవత్సరాల నుంచి నగరంతో పాటు వివిధ మండలాల్లో ఇళ్ల స్థలాలు లేక భూ పోరాటాలు కొనసాగుతున్నాయని, వేలాది మంది నిరుపేదలు అద్దె చెల్లించలేక పేదరికంతో జీవనం సాగిస్తున్నారని చెప్పారు. 19న తహసీల్దార్ కార్యాలయం, 26న కలెక్టరేట్ ముందు వేలాది మంది బడుగు, బలహీన వర్గాలతో ధర్నా చేపట్టనున్నట్లు తెలిపారు.

రోడ్డుపైనే పార్కింగ్

- చూసీ చూడనట్లు వ్యవహరిస్తున్న పోలీసులు
- ఇబ్బంది పడుతున్న మల్లన్న భక్తులు, ప్రయాణికులు

ఐనవోలు మండల కేంద్రంలోని వైన్స్ ముందు పార్కింగ్ చేసిన వాహనాలు

ఐనవోలు, జూలై 13 : మండల కేంద్రంలోని వైన్‌షాప్ ఎదుట మందుబాబులు ఇష్టారీతిన చేస్తున్న వాహనాల పార్కింగ్‌తో ఐనవోలు మల్లన్న ఆలయానికి వచ్చే భక్తులు, ప్రయాణికులు నిత్యం ఇబ్బందులకు గురవుతున్నారు. వరంగల్-ఖమ్మం జాతీయ రహదారి నుంచి హైదరాబాద్ జాతీయ రహదారిని అనుసంధానం చేసే రోడ్డు పున్నేల్ క్రాస్ నుంచి ఐనవోలు మీదుగా పెద్దపెండ్యాల క్రాస్ వరకు ఉంటుంది. మండల కేంద్రంలోని వైన్స్ ముందు రోడ్డుపై విచ్చలవిడిగా వాహనాలు పార్కింగ్ చేస్తుండడం వల్ల ప్రమాదాలు కూడా జరుగుతుండడంతో ప్రయాణికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ముఖ్యంగా ఐనవోలు మల్లికార్జునస్వామి పుణ్యక్షేత్రానికి హైదరాబాద్ నుంచి వచ్చే భక్తులు ఈ రోడ్డు గుండానే ఆలయానికి చేరుకోవాలి. రెండు జాతీయ రహదార్లకు లింక్ రోడ్డుతో పాటు ఐనవోలు, ఒంటిమామిడిపల్లి, పున్నేల్, గర్మిళ్లపల్లి, వెంకటాపురం తదితర గ్రామాల ప్రజలకు ప్రధాన రోడ్డు ఇదే. వైన్స్ ముందు వాహనాలను ఇష్టారీతిన పార్కింగ్ చేయడమే కాకుండా, ప్రయాణికులు ఎవరైనా ప్రశ్నిస్తే చాలు మద్యం మత్తులో ఉన్న వ్యక్తులు గొడవకు దిగుతున్నారు. ఇంకా రాత్రి అయితే ద్విచక్రవాహనంపైన మహిళలు ఆ రోడ్డు మీదుగా ప్రయాణం చేయాలంటేనే భయపడుతున్నారు. నిత్యం రద్దీగా ఉండే రోడ్డు, కూతవేటు దూరంలో పోలీసుస్టేషన్ ఉన్నా ప్రయాణికులు ఇటువంటి దుస్థితి ఎదుర్కోవాల్సి రావడం ప్రయాణికులు శాపంగా మారిందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా పోలీసులు వైన్స్ నిర్వహకులకు సపోర్టు చేయకుండా ఈ రోడ్డు పైన ప్రయాణం చేసే ఐనవోలు మల్లన్న భక్తులు, ప్రయాణికులను సురక్షితంగా గమ్యానికి చేరుకునేలా చర్యలు తీసుకోవాలని వాహనదారులు కోరుతున్నారు.

నగరంపై పోలీసుల నిఘా

సుబేదారి, జూలై 13 : వరంగల్ నగరాన్ని పోలీసులు దిగ్బంధించారు. కొద్ది రోజులుగా నగరంలో నేరాల సంఖ్య పెరగడంతో శాంతి భద్రతల పరిరక్షణ, నేరాలను కట్టడి చేయడానికి పోలీసు కమిషనర్ అంబర్ కిశోర్ ఝూ చర్యలు చేపట్టారు. సీపీ ఆదేశాలతో పోలీసులు ఎక్కడికక్కడ నగరాన్ని శనివారం రాత్రి ఆధీనంలోకి తీసుకున్నారు. వరంగల్, హనుమకొండ బస్‌స్టేషన్లు, వరంగల్, కాజీపేట రైల్వేస్టేషన్లు, ట్రై సిటీలోని వివిధ ప్రాంతాల్లో పోలీసులు నిఘా పెంచారు. సీపీతో పాటు లా అండ్ ఆర్డర్, ట్రాఫిక్, బాంబ్, డాగ్ స్క్వాడ్, ఇతర పోలీసు విభాగాలకు చెందిన డీసీపీలు, ఏసీపీలు, సీఐలు, ఎస్సైలు, సిబ్బంది ప్రత్యేక తనిఖీలు చేపట్టారు.

బైక్ ఢీకొని విద్యార్థి మృతి

ధర్మసాగర్, జూలై 13 : సోమదేవరపల్లె గ్రామానికి చెందిన మౌటం వినయ్(14) 9వ తరగతి చదువుతున్నాడు. శుక్రవారం వ్యవసాయ బావి వద్దకు వెళ్లి సాయంత్రం తిరిగి ఇంటికి వస్తుండగా, అదే గ్రామానికి చెందిన గడ్డం సాయిచరణ్ బైక్‌పై ఎదురుగా వస్తూ విద్యార్థిని ఢీకొట్టాడు. దీంతో వినయ్‌కి తీవ్ర గాయాలై అక్కడికక్కడే మృతిచెందాడు. పోలీసులు కేసు నమోదు చేశారు.

ఢిల్లీకి చెందిన ముగ్గురి అరెస్ట్

కాశీబుగ్గ, జూలై 13: వరంగల్‌లోని బ్యాంక్‌కాలనీకి చెందిన ఓ వ్యాపారిని మోసం చేసిన ముగ్గురు వ్యక్తులను శనివారం అరెస్టు చేసినట్లు మట్టెవాడ సీఐ తుమ్మ గోపి తెలిపారు. కొద్ది నెలల క్రితం బ్యాంక్‌కాలనీకి చెందిన ఓ వ్యాపారికి వాట్సాప్ కాల్ చేసి క్రిప్టో కరెన్సీలోకి మార్చి రూ. ఐదు కోట్లకు రూ. 15 కోట్లు ఇస్తానని చెప్పారు. వారి మాటలు నమ్మిన వ్యాపారి హైదరాబాద్‌కు వెళ్లి రూ. 5 కోట్లు ఇచ్చాడు. కానీ, వ్యాపారి బ్యాంకు ఖాతాలో డబ్బులు జమ కాలేదు. మోసపోయినట్లు గ్రహించిన అతడు మట్టెవాడ పోలీసులకు రెండు నెలల క్రితం ఫిర్యాదు చేశాడు. దర్యాప్తు చేపట్టిన పోలీసులు మోసాలకు పాల్పడింది ఢిల్లీకి చెందిన ముగ్గురు వ్యక్తులుగా గుర్తించి అరెస్టు చేశారు. సుమిత్‌సింగ్, కరందీప్‌సింగ్, సచిన్ శుక్లాను రిమాండ్‌కు తరలించారు. అధిక వడ్డీకి ఆశపడి మోసపోవద్దని ప్రజలను కోరారు.

రోడ్డు ప్రమాదంలో హోంగార్డు మృతి

కరీమాబాద్, జూలై 13: రోడ్డు ప్రమాదంలో హోంగార్డు మృతి చెందిన ఘటన మామునూరులో జరిగింది. గ్రామానికి చెందిన వడ్డేపల్లి సుధాకర్(57) హోంగార్డుగా పని చేస్తున్నాడు. శనివారం విధులకు వెళ్తున్న క్రమంలో మామునూరులోని మహాత్మా జ్యోతిబా పూలే గురుకుల పాఠశాల వద్ద గుర్తుతెలియని వాహనం ఢీకొట్టింది. దీంతో అతడు అక్కడికక్కడే మృతి చెందాడు. పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

శాంతి పరిరక్షణ కమిటీ సమావేశంలో మాట్లాడుతున్న సీపీ

పండుగలు శాంతియుతంగా జరుపుకుందాం

సీపీ అంబర్ కిశోర్ ఝూ

సుబేదారి, జూలై 13 : శాంతియుత వాతావరణంలో పండుగలను జరుపుకుందామని వరంగల్ పోలీసు కమిషనర్ అంబర్ కిశోర్ ఝూ పిలుపునిచ్చారు. మోహర్రం, తొలి ఏకాదశి పండుగల సందర్భంగా నగర శాంతి పరిరక్షణ కమిటీ ఆధ్వర్యంలో శనివారం హనుమకొండలోని వరంగల్ కమిషనరేట్‌లో సీపీ ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. వరంగల్ మత సామరస్యతకు ప్రతీక అన్నారు. పిల్లలు గంజాయి వంటి మత్తు పదార్థాలకు అలవాటు పడకుండా చూడాలని, గంజాయి నిర్మూలనకు సహకారం అందించాలని కోరారు. సమావేశంలో సెంట్రల్ జోన్ డీసీపీ షేక్ సలీమా, అదనపు డీసీపీ రవి, ఏసీపీలు దేవేందర్‌రెడ్డి, నందిరాం నాయక్, తిరుమల్ పాల్గొన్నారు.

సామాజిక తనిఖీ నివేదికను అందజేస్తున్న డీఆర్‌పీలు

'అక్రమాలకు పాల్పడితే సహించేది లేదు'

దామెర, జూలై 13 : మండలంలో చేపట్టిన ఉపాధిహామీ పనులపై సామాజిక తనిఖీ బృందాలు రెండు రోజులుగా నిర్వహించిన తనిఖీలపై శనివారం గ్రామ పంచాయతీల్లో జరిగిన గ్రామ సభల్లో నివేదికలను వెల్లడించాయి. దమ్మన్నపేట, సింగరాజుపల్లి, సీతారాంపురం, దుర్గంపేట, వెంకటాపురం గ్రామాల్లోని గ్రామ పంచాయతీల వద్ద ప్రజలకు ఉపాధిహామీ పనుల్లో లోపాలను తెలిపారు. ఈ సందర్భంగా ఏపీవో శారద మాట్లాడుతూ.. ఉపాధిహామీ పనుల్లో ఎవరైనా అక్రమాలకు పాల్పడితే సహించేది లేదన్నారు. అందుకు బాధ్యులపై చర్యలు ఉంటాయన్నారు. సమావేశాల్లో డీఆర్‌పీలు, ఎఫ్‌ఏలు గోల్కొండ కుమారస్వామి, ముల్క కుమారస్వామి, రాజు, టీఏలు సురేందర్, ప్రిసిల్ల పాల్గొన్నారు.

రైతులకు అందుబాటులో ఎరువులు

ఆత్మకూరు, జూలై 13 : ఆత్మకూరు వ్యవసాయ సహకార సంఘంలో రైతులకు అందుబాటులో ఎరువులు ఉన్నాయని పీఏసీఎస్ చైర్మన్ ఏరుకొండ రవీందర్‌గౌడ్ అన్నారు. శనివారం ఆయన ఆత్మకూరులో మాట్లాడుతూ.. సొసైటీలో డీఏపీ, యూరియా బస్తాలు ఉన్నాయని, తక్కువ ధరకు అమ్ముతున్నామన్నారు. రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని, సొసైటీలో రుణం తీసుకున్న రైతులకు ఎలాంటి సందేహాలు ఉన్నా కార్యాలయంలో సంప్రదించాలన్నారు.

అసిస్టెంట్ కుక్ పోస్టులకు దరఖాస్తుల స్వీకరణ

హసన్‌పర్తి/కమలాపూర్, జూలై 13 : మండలంలోని కేజీబీవీ గురుకుల పాఠశాలలో అసిస్టెంట్ కుక్, కమలాపూర్‌లోని కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయంలో హెడ్ కుక్, అటెండర్ పోస్టుల భర్తీ కోసం దరఖాస్తులు స్వీకరిస్తున్నట్లు రెండు మండలాల విద్యాశాఖాధికారి రాంకిషన్‌రాజ్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. విద్యాలయంలో హెడ్ కుక్, అటెండర్ పోస్టు కోసం పదో తరగతి అర్హత కలిగిన, అసిస్టెంట్ కుక్ పోస్టు కోసం 7వ తరగతి అర్హత కలిగి ఆసక్తి గల మహిళలు సోమవారం సాయంత్రం 5గంటల్లోపు హసన్‌పర్తి, కమలాపూర్ విద్యాశాఖ అధికారి కార్యాలయంలో దరఖాస్తు చేసుకోవాలని కోరారు.

పీహెచ్‌సీ భవనంలోకి పంచాయతీ కార్యాలయం

దామెర, జూలై 13 : మండల కేంద్రంలో అద్దె భవనంలో కొనసాగుతున్న దామెర గ్రామ పంచాయతీ కార్యాలయాన్ని అధికారులు శనివారం పీహెచ్‌సీ భవనంలోకి మార్చారు. పంచాయతీ రికార్డులు, సామగ్రిని ఎంపీవో రంగాచారి ఆధ్వర్యంలో సిబ్బంది తరలించారు. పంచాయతీ కార్యదర్శి నరేశ్ మాట్లాడుతూ ప్రజలు నూతన గ్రామ పంచాయతీ కార్యాలయానికి వచ్చి తమ పనులు చేసుకోవాలని కోరారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ హింగె నాగేశ్వర్‌రావు, భిక్షపతి, కొమ్మాలు, కారోబార్ బొబ్బిలి పాల్గొన్నారు.



శాట్ చైర్మన్‌ను అభినందిస్తున్న డీవైఎస్‌వో అశోక్‌కుమార్

శాట్ చైర్మన్‌ను అభినందించిన డీవైఎస్‌వో అశోక్‌కుమార్

హనుమకొండ చౌరస్తా, జూలై 13 : తెలంగాణ స్పోర్ట్స్ అథారిటీ చైర్మన్‌గా బాధ్యతలు చేపట్టిన కే శివసేనారెడ్డిని హనుమకొండ జిల్లా క్రీడలు యువజన అధికారి గుగులోత్ అశోక్‌కుమార్ అభినందించారు. హైదరాబాద్‌లోని గచ్చిబౌలి స్టేడియంలో శనివారం శివసేనారెడ్డి శాట్ చైర్మన్‌గా బాధ్యతలు చేపట్టారు. శివసేనారెడ్డి నేతృత్వంలో రాష్ట్రంలో క్రీడారంగం అభివృద్ధి చెందాలని ఆకాంక్షించారు.

బార్ ఓనర్‌పై కేసు నమోదు

సుబేదారి, జూలై 13 : హనుమకొండ రాయపురలోని వైశ్రాయ్ బార్ శుక్రవారం లేట్‌నైట్ దాకా తెరిచి ఉండడంతో శనివారం హనుమకొండ పోలీసులు కేసు నమోదు చేశారు. ఓనర్ బత్తిని భిక్షపతి, ముగ్గురు వర్కర్లపై కేసు నమోదు చేసినట్లు పోలీసులు తెలిపారు. రాత్రి ఒంటి గంట వరకు బార్ తెరిచి ఉండడంతో కేసు నమోదు చేశారు.

బాధిత కుటుంబానికి ఆర్థిక సాయం

ధర్మసాగర్, జూలై 13 : మండలంలోని రాపాకపల్లెకు చెందిన వస్కుల సునీల్ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందాడు. శనివారం 2002-23 పదో తరగతి క్లాస్‌మేట్స్ రూ.70,216 ఫిక్స్‌డ్ డిపాజిట్‌ను మృతుడి కూతురు పేర బ్యాంక్‌లో జమ చేసినట్లు తెలిపారు. రూ.3500 ఆర్థికసాయం అందజేశారు. కార్యక్రమంలో శతవేని రాజ్‌కుమార్, పుట్ట రజినీకాంత్, మహేందర్, భిక్షపతి, శాంతిసాగర్, భరత్, అశోక్, రాజు, శ్రీనివాస్, సాంబరాజ్, రవి, నాగరాజు, గురుమూర్తి, దిలీప్, హఫీజ్ ఉన్నారు.

బాధిత కుటుంబానికి ఆర్థికసాయం అందజేస్తున్న క్లాస్‌మేట్స్